నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 22, మార్చి 2024 పేజీలు: 04

## సజావుగా సాగుతున్న పది పరీక్షలు



- నాగర్ కర్నూల్ కలెక్టర్ పి.ఉదయ్ కుమార్!
- పదో తరగతి పరీక్షల కేంద్రాన్ని సందర్శన!

2

# మహబూబాబాద్ లోక్‌సభ రాజకీయాలు రసవత్తరం




## వెనుకబడిన ప్రాంతమైనప్పటికీ.. రాజకీయ చైతన్యం మెండు..



మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)-మార్చి 21:

గిరిజనులు, ఆదివాసీలు, ఇతర దళిత జనాభా అధికంగా వున్న నియోజకవర్గం మహబూబాబాద్. వెనుకబడిన ప్రాంతంగా గుర్తింపు వున్నప్పటికీ.. రాజకీయ చైతన్యం మాత్రం ఇక్కడి వారిలో మెండు. విభిన్నమైన తీర్పు ఇవ్వడంలో మహబూబాబాద్ ఓటర్లు ముందుంటారు. విస్తారమైన అటవీ ప్రాంతం, విలువైన ఖనిజ సంపదకు నిలయం ఈ సెగ్మెంట్. 1957లో ఏర్పడిన ఈ నియోజకవర్గంలో తొలినాళ్లలో కాంగ్రెస్ పార్టీదే ఆధిపత్యం కాగా.. ఆ తర్వాత బీఆర్ఎస్ పార్టీ తన కంచుకోటగా మార్చుకుంది. 1957,62, 65లలో కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్‌లో విజయం సాధించగా..1967 నుంచి 2008 వరకు ఆ నియోజకవర్గం రద్దయ్యింది. 2009లో తిరిగి పునరుద్ధరించగా.. కాంగ్రెస్ తరపున బలరాం నాయక్ గెలిచి కేంద్ర మంత్రి అయ్యారు. ఆ తర్వాత 2014, 19లలో బీఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్‌లో విక్టరీ కొట్టింది.

మిగతా 2లో..



## ఒక్క రాత్రి నాలుగు ఇళ్లలో చోరీ

- చందాపూర్ గ్రామంలో అర్ధరాత్రి దొంగల హల్‌చల్

2

# యథేచ్ఛగా మట్టి రవాణా

## చెరువు మట్టి తరలించి సొమ్ము చేసుకుంటున్న ఇటుక బట్టీల వ్యాపారులు

- రంగాపూర్‌లో ఇష్టారాజ్యంగా నల్లమట్టి తరలింపు
- అక్రమార్కులకు అధికారుంటే భయం లేదా?
- దళారులను నియంత్రించేందుకు అధికారులు ముందుకొస్తే పొలిటికల్ అడ్డు?
- దళారులపై చేసేది ఏం లేక మౌనంగా ఉండిపోతున్న ఉన్నతాధికారులు?
- అధికారులు స్పాట్‌కి వచ్చినా.. చర్యలేవి?
- అడ్డొస్తే అడ్డు తొలగిస్తామంటున్న వ్యాపారులు?

2



# మహబూబాబాద్ లోక్‌సభ రాజకీయాలు రసవత్తరం

(మొదటిపేజీ తరువాయి..)

**మానుకోట గిరిజనుల అడ్డా..**

మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో డోర్నకల్, మహబూబాబాద్, నర్సంపేట, ములుగు, పినపాక, ఇల్లందు, భద్రాచలం అసెంబ్లీ నియోజవకర్గాలున్నాయి. మహబూబాబాద్, వరంగల్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఈ నియోజకవర్గం విస్తరించి వుంది. వీటిలో నర్సంపేట తప్పించి మిగిలిన 6 నియోజకవర్గాలు ఎస్టీ రిజర్వ్‌డ్. 2019 నాటికి మహబూబాబాద్ లోక్‌సభ పరిధిలో ఓటర్ల సంఖ్య 14, 24,385 మంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 9,83, 535 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

74.7 శాతం పోలింగ్ నమోదైంది. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబాబాద్ పరిధిలోని ఏడు శాసనసభ స్థానాల్లో 6 చోట్ల కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగా.. ఒకచోట బీఆర్ఎస్ గెలిచింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితకు 4,62,109 ఓట్లు.. కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌కు 3,15,446 ఓట్లు పోలయ్యాయి. మొత్తంగా బీఆర్ఎస్ అభ్యర్థి 1,46,663 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్ కోసం ఆశావహుల జాబితా ఎక్కువైంది. నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలంగా వుండటంతో ఖచ్చితంగా గెలుస్తామన్న నమ్మకంతోనే నేతలు టికెట్ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నా రు. 47 మంది ఈ టికెట్ కోసం దరఖాస్తు చేసుకోగా.. వీరిలో బలరాం నాయక్‌నే టికెట్ వరించింది. గతంలో ఎంపీగా, కేంద్ర మంత్రిగా చేసిన అనుభవం.. నియోజకవర్గంలో విస్తృతంగా వున్న పరిచయాలు, కాంగ్రెస్ దూకుడు నేపథ్యంలో విజయం ఖాయమనే ధీమాలో బలరాం వున్నారు.

**మూడు పార్టీల్లోనూ బలమైన అభ్యర్థులు..**

బీఆర్ఎస్ విజయానికి వస్తే.. సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవితకు టికెట్ ఖరారు చేశారు పార్టీ అధినేత కేసీఆర్. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీకి కంచుకోటగా వున్న మహబూబాబాద్‌ను ఎట్టి పరిస్థితుల్లో చేజార్చుకోకూడదని ఆయన కృతనిశ్చయంతో వున్నారు. కేసీఆర్ నాయకత్వం, బీఆర్ఎస్‌పై సానుభూతి, బలమైన కేడర్, కాంగ్రెస్ వైఫల్యాలతో తన విజయం ఖాయమని కవిత ధీమాగా వున్నారు. అటు బీజేపీ కూడా మహబూబాబాద్‌ను తన ఖాతాలో వేసుకోవాలని భావిస్తోంది. బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ సీతారాం నాయక్ బీజేపీలో చేరడంతో ఆ పార్టీకి బలమైన అభ్యర్థి దొరికినట్లయ్యింది. మూడు పార్టీల్లోనూ హేమాహేమీలైన అభ్యర్థులు కావడంతో విజయం ఎవరిని వరిస్తుందో వేచి చూడాలి.

# యథేచ్ఛగా మట్టి రవాణా





**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ మార్చి 21:**

రోజురోజుకు ఇటుక బట్టీల వ్యాపారులు ప్రధాన చెరువుల నుండి జెసిపి యంత్రాలతో నియోజకవర్గంలోని ఎక్కడపడితే అక్కడ తోడేస్తూ చెరువు మట్టిని ఇటుక బట్టి వ్యాపారులకు ధనంగా మారింది. అడ్డొస్తే ఎంతటి వారినైనా అడ్డు తొలగించి వ్యాపారం చేసుకోవడానికి ముందుకు వస్తున్నారని విమర్శలు వెల్లువెత్తున వినిపిస్తున్నాయి. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామంలో ఉన్న ప్రధాన చెరువు నుండి బుధవారం రాత్రి నుండి గురువారం ఉదయం 11 గంటల వరకు 60 నుండి 70 ట్రాక్టర్లుతో చెరువు మట్టిని కొల్లగొడుతున్నారు. అక్రమ వ్యాపారులు రాత్రి వేళలో గుట్టు చప్పుడు కాకుండా జెసిపి యంత్రాలతో టాక్టర్లలో నల్ల మట్టిని నింపుతూ ఇటుక బట్టీలకు తరలిస్తున్న విషయం తెలుసుకొని సంబంధిత అధికారులు రావడం జరిగింది. వచ్చిన అధికారులు మౌనం వీడి వెళ్లిపోవడం వెనక ఆంతర్యం ఏమిటని రంగాపురం గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. అంతటితో ఆగకుండా గురువారం ఉదయం నుండి 11 గంటల వరకు యదేచ్ఛగా చెరువులో మట్టిని తోడేస్తూ కాసుల వర్షం కురిపించుకుంటున్నారు. మళ్లీ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వాహనాల నెంబర్లను రాసుకొని వెళ్లడం జరిగింది. కానీ వాటిపైన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏంటని పలువురు గుసగుసలాడుకుంటున్నారు.

**అధికారులు అంటే అక్రమ వ్యాపారులకు భయంలేదా?**

ఒకప్పుడు ఏదైనా పని చేద్దామంటే ఎక్కడ ఎవరు వచ్చి ఎలాంటి కేసులు నమోదు చేస్తారో అన్న భయం అక్రమార్కుల గుండెల్లో గుబులు పుట్టేలా అధికారులు ఉండేవారు. ప్రస్తుతం అధికారులు అంటే అక్రమ వ్యాపారులకు భయమే లేకుండా పోయిందని నియోజకవర్గంలోని ఆయా మండలాల ప్రజలు అంటున్నారు. ప్రజాధనాన్ని కొల్లగొడుతూ అక్రమంగా దుర్వినియోగానికి పాల్పడుతున్న వారిపై సంబంధిత అధికారులు కొరడా రులిపిద్దామంటే... గల్లీ నుండి పట్టణం వరకు పొలిటికల్ నాయకులు అడ్డుపడడంతో అక్రమ వ్యాపారస్తులు మరింత రెచ్చిపోతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ వ్యాపారానికి ఎవరైనా అడ్డు తగిలితే మీ అడ్డు లేకుండా చూస్తామని హెచ్చరికతో చెప్పకనే చెబుతున్నారు. అలాంటప్పుడు అక్రమ వ్యాపారస్తులపై అధికారులు చర్యలు తీసుకోకుండా మౌనంగా ఉండి ఉండిపోవడం ఏంటని గ్రామస్తులు అంటున్నారు. మరి కొంతమంది అక్రమార్కులకు కొమ్ముకాస్తూ వారు ఇచ్చే అమ్యమ్యాలకు లోబడి పోతున్నారని విమర్శలు వస్తున్నాయి.

**రంగాపూర్ గ్రామ ప్రధాన చెరువులో నల్ల మట్టి టాక్టర్లలో తరలింపు..**

పట్టపగలే జెసిపి యంత్రాలతో నల్ల మట్టిని తరలించేందుకు 50 నుండి 60 ట్రాక్టర్లు పెట్టి రంగాపూర్ గ్రామ ప్రధాన చెరువు నుండి చేదురు బావి, తదితర ఇటుక బట్టీల దగ్గరికి వందల ట్రాక్టర్లు ద్వారా నల్ల మట్టిని తరలిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ కు రూ. 700 ఉంటుందని తెలిపారు.

**సంఘటన స్థలానికి అధికారులు వచ్చారు.. మౌనంగా వెళ్లారు..**

గత రెండు రోజుల నుండి ప్రధాన చెరువులో నుండి నల్లమట్టిని తరలిస్తున్న విషయం తెలుసుకొని సంబంధిత రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు వచ్చారు.. చూసి వెళ్లిపోయారు.. ఎవరిపైనా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక అంతర్యం ఏమిటని గ్రామ, మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

**అచ్చంపేట తాసిల్దార్ వివరణ..:** గురువారం నేటి ఫోకస్ న్యూస్ అచ్చంపేట తాసిల్దార్ ను రంగాపూర్ గ్రామం లో ప్రధాన చెరువులో నుండి నల్ల మట్టిని తరలిస్తున్న విషయంపై వివరణ కోరగా.... విషయం తెలుసుకొని మా సిబ్బందిని సంఘటన స్థలానికి పంపించడం జరిగిందని తెలిపారు. చెరువు మట్టి మా పరిధిలో కాదని తాసిల్దారు చెప్పడం జరిగింది.

**ఎస్సై రాముడు వివరణ..:** రంగాపూర్ గ్రామ చెరువులో విచ్చలవిడిగా నల్లమట్టి తరలిస్తున్న విషయం తెలుసుకున్న ఎస్ఐ రాములు సంఘటన స్థలానికి కానిస్టేబుల్స్ పంపించడం జరిగిందని తెలిపారు. చెరువులో పది ట్రాక్టర్లు, రెండు జెసిపిలు ఉన్నాయని వాటి నెంబర్లను రాసుకొని రావడం జరిగిందని తెలిపారు. నల్ల మట్టి ఎక్కడ తరచూ ఏ పని మీద అన్న విషయంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టి తథానంతరం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**ఇరిగేషన్ ఏఈ రమేష్ వివరణ..**

రెండు రోజుల నుండి చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తున్న విషయంపై ఇరిగేషన్ ఎఇ రమేష్ ను నేటి ఫోకస్ న్యూస్ వివరణ కోరడం జరిగింది. అందుకు చెరువు మట్టిలో ఎలాంటి అనుమతులు ఎవరికి ఇవ్వలేదని అక్రమంగా తరలిస్తే వారిపై చర్యలు తప్పవని తెలిపారు. పంట పొలాలకు చెరువుమట్టి కావాలని అర్జు మాత్రమే పెట్టుకున్నారని, అధికారికంగా ఎవరికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. పంట పొలాల పేరుతో ఇసుక బట్టీల వ్యాపారులకు చెరువు మట్టిని అమ్మినట్లు మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఒక్క రాత్రి నాలుగు ఇళ్లలో చోరీ

**అచ్చంపేట (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) -ఆర్.భరత్ మర్చి 21:**

జిల్లాలోని అచ్చంపేట మండలం చందాపూర్‌లో బుధవారం అర్ధరాత్రి దొంగలు పలు ఇండ్లలో చొరబడి హల్చల్ చేసిన సంఘటన చోటు చేసుకుంది. గురువారం ఉదయం బాధితులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామస్తులందరూ గాడ నిద్రలో ఉన్న సందర్భంలో ఇంట్లో చొరబడి బీరువా లాకర్ను గడ్డపారతో పెకిలించి రూ.50 వేలు నగదు 2తులాల బంగారం 15 తులాల వెండి ఎత్తుకెళ్లిరని శీను గౌడ్ అనే బాధితుడు వాపోయాడు. బైక్ కూడా ఎత్తుకెళ్లారన్నారు. ప్రమీలమ్మ ఇంట్లో చొరబడి నగదు పదివేలు, బాల్ రెడ్డి ఇంట్లో మరికొంత నగదు, అలాగే నర్సిరెడ్డి ఇంట్లో దొంగిలించేందుకు ప్రయత్నం చేసిన ఏమి దొరకకపోవడంతో వెళ్లిపోయారని తెలిసింది.

**ఆందోళనలో గ్రామస్తులు..**

బుధవారం రాత్రి గ్రామంలో ఒకేసారి నాలుగు ఇళ్ల ల్లో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనాలకు పాల్పడడంతో గ్రామస్తులందరూ భయంకరమైన చెందుతున్నారు. వేసవికాలంలో రాత్రిపూట గ్రామస్తులు ఆరుబయట నిద్రిస్తుంటామని ఇలాంటి పరిస్థితులు ఎదురైతే.. ఆరుబయట నిద్రించడం ఇక ఇబ్బందికరంగానే ఉంటుందని ఆందోళన చెందుతున్నారు. విషయం తెలుసుకున్న అచ్చంపేట సీఐ రవీందర్ చందాపూర్ గ్రామానికి చేరుకొని పరిశీలిస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సింది.

## సజావుగా 'పది' పరీక్షలు

**నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్ మార్చ్ 21**

జిల్లాలో పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో గురువారం నాగర్ కర్నూల్ జిల్లా, పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న రెండు పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్,ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్, పరీక్ష కేంద్రంలోకి వెళ్లి పరీక్షలు కొనసాగుతున్న తీరును వారు పరిశీలించారు. విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు పరిశీలించి, అధికారులు పలు సూచనలు చేశారు. పరీక్ష కేంద్రంలో త్రాగు నీరు, ఎఎన్ఎం ఏర్పాటుతో అత్యవసర మందులు ఏర్పాటును పరిశీలించారు. ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని, మరుగు దొడ్లు, త్రాగు నీరు ఏర్పాటు ఉన్నాయా అని అడుగగా అన్ని వసతులు ఏర్పాటు చేశామని చీఫ్ సూపరింటెండెంట్ తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి సెల్‌ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలతో ఎవరిని అనుమతించొద్దని భద్రతను సిబ్బందిని ఆదేశించారు. గురువారం నిర్వహించిన ఆంగ్ల పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 105 26 మంది విద్యార్థులకు గాను 10504 మంది విద్యార్థులు నేటి ఆంగ్ల పరీక్షకు హాజరు కాగా 22 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు డీఈవో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ డీఈవో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 28 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసినట్టు తెలిపారు.

# నేడు మాదిగల ఆత్మగౌరవ రౌండ్ టేబుల్ సమావేశం

కంటోన్మెంట్ లో మాదిగలు ఎక్కువ జనాభా ఉన్నప్పటికీ రాజకీయ పార్టీలు చిన్నచూపు చూస్తున్నాయని మాదిగల ఆవేదన

కంటోన్మెంట్ నియోజకవర్గంలో మాదిగ అభ్యర్థిని గెలిపించుటకు ఎమ్మార్పీఎస్ కృషి చేస్తుంది.

రాష్ట్రంలో 3 పార్లమెంటు స్థానంలో బిజెపి 2 స్థానాలు కేటాయించింది.

మిగతా పార్టీలన్నీ రెండు స్థానాలు కేటాయించాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్.



ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్: సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో మాదిగ సామాజికవర్గం ఎక్కువగా ఉన్నప్పటికీ, కొంతమంది స్వార్థపూరితంగా ఒక వర్గానికి కొమ్ముకాడని ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తుందని, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కంటోన్మెంట్లో మాదిగలు ఎక్కువగా ఉన్నారని ప్రతి రాజకీయ పార్టీ, మాదిగలకే ఈసారి కంటోన్మెంట్ అసెంబ్లీ, 2 పార్లమెంట్ టికెట్లు కేటాయించాలని కరపత్రని విడుదల చేసిన మందకృష్ణ మాదిగ మీడియాతో మాట్లాడుతూ... హైదరాబాద్ మహానగరంలో ఏకైక ఎస్సీ రిజర్వుడు స్థానం సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం, ఈ నియోజకవర్గంలో మాదిగ సామాజికవర్గం ఎక్కువగా ఉన్నప్పటికీ, సిట్టింగ్ ఎమ్మెల్యే అని 25 సంవత్సరాలు, అంతకుముందు మాల సామాజికవర్గానికి టికెట్లు ఇవ్వడం వలన, మాదిగ సామాజిక వర్గానికి అవకాశం దక్కలేదని ఆయన తీవ్ర స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల నాయకులను విమర్శించారు. ఇప్పుడు జరగబోయే ఉప ఎన్నికలలో ప్రతి రాజకీయ పార్టీ మాదిగలకు అవకాశం ఇవ్వాలని, లేనిపక్షంలో మాదిగల విశ్వరూపం చూపిస్తామని మందకృష్ణ మాదిగ వివిధ రాజకీయ పార్టీలను అగ్ర నేతలను హెచ్చరించారు. మాదిగలకు సముచిత స్థానం కల్పించడంలో రాజకీయ పార్టీల నాయకులు వివక్షత చూపుతున్నారని, నేడు శుక్రవారం నాడు 11 గంటలకు క్లాసిక్ గార్డెన్ లో మాదిగల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, మాదిగ, మాదిగ ఒక కులాల నాయకులందరూ హాజరు కావాలని, ఎమ్మార్పీఎస్ నేతలు అజిత్ కళ్యాణ్, ఇటుక శ్రీ కిషన్ మాదిగలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు విజయ రామారావు మాదిగ, నరేందర్ బాబు మాదిగ, రొట్టెల సునీల్ మాదిగ, కంపెల్లి శ్రీకాంత్ మాదిగ, తదితర ఎమ్మార్పీఎస్ నేతలు పాల్గొన్నారు.

# ముమ్మరంగా కొనసాగుతున్న సామాజిక తనిఖీ



తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)మార్చి 21: మండల కేంద్రం లోని 29 గ్రామపంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2022-23 సంవత్సరంలో జరిగినటువంటి అభివృద్ధి పనులపై సాట్ వారి ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ ముమ్మరంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా తొర్రూర్ మండలం అమ్మాపురం గ్రామంలో జరిగినటువంటి ఉపాధి హామీ పనుల లో భాగంగా కూలీలకు గాను 919216 రూపాయలు, మెటీరియల్ ఖర్చులకు 3,20,573 రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని వీటికి సంబంధించిన కొలతల పుస్తకాలు మస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని అమ్మాపురం బిఆర్పి వేల్పుల యాకయ్య అన్నారు. అమ్మాపురం గ్రామంలోని శ్రీరాములకుంటలో జరిగిన రేగడి పూడిక తీత పనులకు సంబంధించిన కొలతలను పంచాయతీ కార్యదర్శి శ్రావణి సమక్షంలో బిఆర్పి యాకయ్య పని ప్రదేశాన్ని భౌతికంగా పరిశీలించిన అనంతరం కొలతలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వి ఎస్ ఏ కుర్ర సాత్విక్, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ యాకయ్య గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# నూతన వస్త్రాలయాన్ని ప్రారంభించిన బీపీ నాయక్

**శ్రీ భవాని టైలరింగ్ వారి ఆధ్వర్యంలో**



(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు మార్చి 21: బోనకల్ స్థానిక మండల కేంద్రంలో జగ్గయ్యపేట రోడ్డు సమీపంలో శ్రీ భవాని టైలరింగ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన వస్త్రాలయాన్ని కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్, బుదవారం ప్రారంభించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మగ్గం వర్క్ నైపుణ్యంతో తయారు చేయబడ్డ సరికొత్త వస్త్రాలను మహిళలందరికీ అందుబాటులో తీసుకురావడం శుభ పరిణామమని, ఆసక్తిగల మహిళలకు ఈ నైపుణ్యాన్ని అందించాలని వారి అభిలాష గొప్పదని కొనియాడారు. ఈ సందర్భంగా శ్రీ భవాని టైలరింగ్ నిర్వాహకులు మరీదు ఉపేందర్ మరియు వారి బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో రమేష్ నాయక్, సూర్య, గోపి, దుర్గా మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# వైయస్ జగన్ గెలుపు కోసం తెలంగాణ రాష్ట్రం వైఎస్ఆర్ అభిమానులు అందరూ సిద్ధం కావాలి

ఇరుగు జానేష్



(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు మార్చి 21: ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం బోనకల్ మండల రాష్ట్ర నాయకులు కొండ రాఘవ రెడ్డి శీలం చెన్నా రెడ్డి ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్కినేని సుధీర్ బాబు అదేవిధంగా బోనకల్లు మండల నాయకులు ఇరుగు జానేసు తెలుగు రాష్ట్రాలలో ఉన్నటువంటి వైఎస్ఆర్ కుటుంబ అభిమానులు మరియు నాయకులు కార్యకర్తలు ఈ ఎలక్షన్ పోలింగ్ ముగిసే వరకు మనం చేయవలసిన పని ఒకటే మన గుర్తు ఫ్యాను గుర్తు అని ఊరు ఊరునా వాడవాడనా ప్రతి గల్లీ గల్లీనా చాటి చెప్పే బాధ్యత మన వైఎస్ఆర్ అభిమానులు తీసుకోవాలని మరి ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి వైఎస్ఆర్ అభిమానులు ఆనాడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరియు వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు రాష్ట్ర నాయకులు జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జీలు మండల అధ్యక్షులు మండల నాయకులు గ్రామ నాయకులు ప్రతి ఒక్కరూ జగనన్న సైనికుల అందరూ యుద్ధానికి వేమసిద్ధిమే అంటూ తెలంగాణ రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేము సిద్ధమే జగనన్న ముఖ్యమంత్రి కావాలని తెలంగాణ కార్యకర్తలు అందరూ కోరుకుంటున్నాం.

# రెండో వార్డులో పర్యటించిన టి.ఎన్ శ్రీనివాస్

బోర్డు సీఈవో మధుకర్ నాయక్ ను వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరిన టీ.ఎన్.





ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్ : కంటోన్మెంట్ నియోజకవర్గం 2వ వార్డు ఇందిరమ్మ నగర్, శ్రీలంక బస్తిలలో, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు టి.ఎన్ శ్రీనివాస్ బస్తీలలో పర్యటించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టి.ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ... రోడ్ల, డ్రైనేజీ, త్రాగునీరు లేకపోవడం వంటి సమస్యలను, స్థానిక ప్రజలు తనకు తెలిపారని, బోర్డు సి.ఈ.ఓ మధుకర్ నాయక్ దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే సమస్యలను పరిష్కారం అయ్యేటట్లు చూస్తానని, ఆయన స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుమార్ ముదిరాజ్, హాహబ్, అజ్జు, నజర్, ముబిన్, ఆయుబ్, ఇబ్రహీం, సమీర్, బేగం, అస్మా బేగం, తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా పట్టివేత

ఆబ్కారి సబ్ ఇన్స్పెక్టర్ రవళి



తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)మార్చి 21: పట్టణ కేంద్రం లోని ఎస్బిఐ బ్యాంక్ వెనుక గల్లీలో తొర్రూర్ ఆబ్కారి సబ్ ఇన్స్పెక్టర్ రవళి తమ సిబ్బందితో రైడింగ్ చేసే క్రమంలో పోలీస్ జీప్ సౌండ్ విని అజ్ఞాత వ్యక్తులు నలుగురు రెండు లీటర్ల థమ్సప్ బాటిల్లలో నాటు సారాను గల్లీలో వదిలి వెళ్ళినారు.అజ్ఞాత వ్యక్తులు కోసం గాలింపు చేసిన దొరకలేదు. వదిలిన నాటు సారా బాటిల్లను గురువారం మధ్యాహ్నం 12 గంటల పది నిమిషాలకు అబ్కారి సబ్ ఇన్స్పెక్టర్ రవళి తమ సిబ్బందితో బాటిల్లను స్వాధీనం చేసుకొని పోలీసు వెహికల్ లో తీసుకెళ్లారు.

# పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)మార్చి 21:** అంగన్వాడి కేంద్రాల్లో అందించే పోస్టికహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తొర్రూర్ సెక్టార్ అంగన్వాడీ సూపర్వైజర్ శోభా అన్నారు. గురువారం తొర్రూర్ ఎస్సీ కాలనీ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉన్న ఒకటవ సెంటర్లో పోషణ పక్వాడ్ వారోత్సవాలు నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ గర్భిణీ బాలింతలకు గర్భిణీలకు చిన్న పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో పాలు గుడ్లు పౌష్టికాహారం. బాలామృతం అందిస్తున్నామని తెలిపారు. బిడ్డ ఎదుగుదలకు తప్పనిసరిగా తల్లి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని కోరారు. చిరుధాన్యాలు. పాలతో చేసే పదార్థాలు తదితర పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ రాజ సుకన్య. అంగన్వాడి టీచర్లు లలిత సాంబలక్ష్మి ఫిరోజా ప్రమీల వైద్య సిబ్బంది వెన్నెల ఆశ వర్కర్లు గర్భిణీ బాలింతలు చిన్న పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కోట రాంబాబుకి నామినేట్ పోస్ట్ ఇవ్వాలి

**మధిర నియోజకవర్గంలో అధిక జనాభా ఉన్న**

**మాదిగలకు నామినేట్ పదవీ కేటాయించాలి**

**మాదిగ ప్రజలారా ఆలోచించండి**

**అంబేద్కర్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు చిట్టిపోగు అంబేద్కర్ నాగరాజు**



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,చింతకాని మార్చి 21:** తెలంగాణ రాష్ట్రంలోనే మాదిగలకు అన్యాయం జరుగుతుంది. ఉదాహరణకు ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం లోని ఒక నామినేట్ పోస్ట్ మాదిగ కు ఇవ్వకపోవడం చాలా బాధాకరమైన విషయం మధిర నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క దయచేసి మాదిగలను గుర్తించి మాదిగలకు నామినేట్ పోస్టు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. గత పది సంవత్సరాలుగా మాదిగల తరఫునుంచి డాక్టర్ కోటా రాంబాబు ప్రజల్లో నిత్యం తిరుగుతూ ఉన్నారు. అలాగనే ఖమ్మం జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన అనుచరుడుగా ఉన్నారు. ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రులు కూడా ఆలోచించి డాక్టర్ కోట రాంబాబు కి కంపల్సరిగా ఒక నామినేట్ పోస్టు కంపల్సరిగా ఇవ్వాలని స్వచ్ఛందంగా మాదిగలు కోరుకోవడం జరుగుతుంది. దయచేసి ముగ్గురు మంత్రులు కూడా ఆలోచించి తుది నిర్ణయం తీసుకోగలరు. చింతకాని మండలం అంబేద్కర్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు చిట్టిబాబు అంబేద్కర్ నాగరాజు అన్నారు.

# సమయపాలన పాటించని అధికారులను మందలించిన ఎమ్మెల్యే



**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 21 :** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ఏరియా హాస్పటల్ ని ఆకస్మికంగా సందర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి. సమయానికి రావలసిన డాక్టర్స్ సమయానికి హాస్పటల్ లో లేకపోవడంతో అధికారులకు ఫోన్ చేసి హెచ్చరించారు. అలాగే హాస్పిటల్ పరిసరాలు మరియు పేషంట్స్ ఉండే వార్డ్స్ అన్ని పరిశుభ్రంగా ఉంచాలని వారిని ఆదేశించారు. కార్పొరేట్ హాస్పిటల్ కి దీటుగా మన ప్రభుత్వ ఆసుపత్రులు ఉండాలని మేము ఆదేశాలు ఇస్తుంటే మీరు ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అని హాస్పిటల్ సిబ్బందిపై మండిపడ్డారు. హాస్పటల్ లో ఉన్న పేషెంట్స్ మరియు అక్కడ ఉన్న గ్రామ ప్రజలతో మాట్లాడారు.



# లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత అల్పాహార పంపిణీ





**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 21 :** మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా హాస్పటల్ నందు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పాహార పంపిణీ కార్యక్రమం 500 రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి, వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న నిరుపేద కుటుంబాలకు ఉపయోగ పడేలా ఇలాంటి ఉచిత అల్పాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించడం చాలా అభినందనీయం అన్నారు. అలాగే లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ద్వారా నిర్వహించే ఎన్నో సేవాకార్యక్రమాలు ఎంతోమంది సామాజిక వేత్తలకు ఆదర్శం అని అన్నారు. నన్ను కూడా ఈ ఫౌండేషన్ లో భాగస్వామ్యులు చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. అలాగే ఫౌండేషన్ ద్వారా సేవలు అందిస్తున్న పలువురికి సర్టిఫికెట్స్, ఫౌండేషన్ బ్యాడ్జిలు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





